01ATP15F_01ATP15F.qxd 15-03-2023 PM 11:15 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 16 మార్చి 2023 పేజీలు : 04

# ఘనంగా ఖాద్రీషుని తీర్థవాదితో ముగిసిన బ్రహ్మోత్సవాలు



కోనేరులో చక్రస్నానం ఆచరించిన శ్రీమహావిష్ణువు



బృగు తీర్థంలో సాంప్రదాయ బద్ధంగా తీర్థవాది నిర్వహించిన ఈఓ, చైర్మన్

**కదిరిటౌన్, మార్చి 15 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీఖాద్రిషుని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘనంగా తీర్థవాదిని నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేతుడైన ఖాద్రీషున్ని యాగ శాల నుంచి నిత్యకైంకర్యములు, కళశ పూజ, మహా మంగళ హారతి, మహానివేదన, మహా దిష్టి పూజలు నిర్వహించి అనంతరం దవనం, మిరియాలతో శ్రీవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఈఓ పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది రాజారెడ్డి, రమేష్‌తోపాటు భరత్ తదితరులు శ్రీవారి రథంతాన్ని, వసంతాలు చల్లుకుంటూ కోనేరు వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బృగుతీర్థంలో స్వామివారిని, అమ్మవార్లను చక్రస్నానం చేయించి, కోలాహలం నడుమ తీర్థవాహిని నిర్వహించారు. సా ్వమివార్లకు క్షీరాభిషేకం, గంగాజలాభిషేకం, పసుపు, కుంకుమనీటితో మహా నివేదన గావించి చక్రస్నానాలు చేయించి వసంతాలు చల్లుకున్నారు. అనంతరం స్వామివారికి సంప్రోషణ కార్యక్రమాలు అనంతరం ధ్వజారోహణ అనంతరం గరుత్మంతుని జెండాను విప్పి స్వామివారిని యదాస్థితిగా గర్భగుడిలోకి ప్రవేశం కల్పించారు. దీతంఓ బ్రహ్మోత్స వాలు ముగిశాయి. స్వామివారి కంకనాలు విప్పి, మంగళకరమైన పూజలు ఆలయ ప్రధాన అర్చకులు అంజనా ఆచార్యులు, నరసింహా చార్యులు, పార్థసారథి ఆచార్యులు, కుమారస్వామిలు చేశారు. దీంతో కదిరి బ్రహ్మోత్సవాల తంతు ముగిసింది.

# ఉపాధ్యాయ శాసనమండలిలో విజయం సాధించేది ఎవరు..?

## - నేటి సాయంత్రంకి ఫలితం వెల్లడి



రామచంద్రారెడ్డి



రూపాయి డాక్టర్



ఒంటేరు శ్రీనివాసులు



కత్తి నరసింహారెడ్డి



జివి.నారాయణరెడ్డి

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో**

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి ప్రధానంగా బరిలో ఉన్న అభ్యర్థులు భవితవ్యం నేటితో తేలనుంది. బుధవారం జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు ఎన్నికల కౌంటింగ్ ప్రదేశాన్ని పోలీసులు సైతం ఆధీనంలోకి తీసుకున్నారు. ఇక అభ్యర్థులు గెలుపు మాదంటే మాదే అన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.. వారిలో ముఖ్యంగా వైసిపి అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, ఎపిటిఎఫ్ 257 అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసరెడ్డి, ఎపిటిఎఫ్ 1938 అభ్యర్థి చామల అనిల్ వెంకట ప్రసాద్, ఇండిపెండెంట్ అభ్యర్థి జివి.నారాయణరెడ్డి నువ్వా నేనా అన్న రీతిలో పోటి పడుతున్నారు. గురువారం జరిగే ఓట్ల లెక్కింపులో వీరి భవితవ్యం తేలనుంది. ఆశల పల్లకిలో ఉన్న అభ్యర్థులకి ఓటర్ దేవుళ్ల ఎలా తీర్పు ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నేడు ఓట్ల లెక్కింపు

## - ఓట్ల లెక్కింపుపై అన్ని ఏర్పాట్లు పూర్తి - 16తేది రాత్రికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు

## - 17వ తేది రాత్రికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలు





ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో**

కడప-అనంతపురం-కర్నూలు జిల్లా పట్టభద్రుల, ఉపాధ్యా నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు కళాశాలలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు, సిబ్బంది పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కసం సిబ్బందిని ఏర్పాట్లు చేసి ఇప్పటికే రెండు సార్లు శిక్షణ ఇవ్వడం, కౌంటింగ్ హాల్‌లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏజెంట్ల నియామకం కూడా జరుగుతోందన్నారు. ఎన్ని ఓట్లు పోలయ్యాయో దాన్ని బట్టి ఎన్ని రౌండ్ల కౌంటింగ్ నిర్వహించాలనే దానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు ఉండగా, గురువారం ముందుగా పోలింగ్ స్టేషన్ వారీగా ఓట్లు విడగొట్టిన తర్వాత బండ్లింగ్ చేసి వాటిని డీటెయిల్డ్ కౌంటింగ్‌కి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 25,884 ఓట్లు పోల్‌కాగా, డీటెయిల్డ్ కౌంటింగ్‌కి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా, 2 రౌండ్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. 2 రౌండ్స్ కోసం ఇనిషియల్‌కౌంటింగ్ అయ్యాక ఆరు గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. 6 గంటల తర్వాత మొదటి ప్రాధాన్యత ప్రకారం ఎవరైనా గెలిచారా లేదా, కోటా ఎవరికైనా వచ్చిందా లేదా అనేది తెలుస్తుందని, కోటారాని పక్షంలో అక్కడి నుంచిఎలిమినేషన్స్ మొదలవుతుందన్నారు. ఎలిమినేషన్ మొదలైన తర్వాత ప్రతి అభ్యర్థి ఓట్లను వేరే వాళ్లకు ప్రాధాన్యత ప్రకారం ట్రాన్స్ ఫర్ చేసుకుంటూ ఏ స్టేజీలో కోటా క్రాస్ అవుతుందో ఆ స్టేజీల్లో ఫలితం డిక్లర్డ్ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి గురువారం రాత్రికి గానీ, శుక్రవారం ఉదయంలోపు ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 49 మంది అభ్యర్థులు ఉన్నారని, ఓట్లు కూడా 2.45 లక్షల వరకు ఓట్లు పోలయ్యాయని, ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్‌లో 24 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 388 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని, మొదటి 16, 17 రౌండ్ల పోలింగ్ స్టేషన్ బాక్సులు తీసుకువచ్చి పేపర్స్ సరిచూసుకుని బండ్లింగ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ గురువారం సాయంత్రం వరకు జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం డిటెల్డ్ కౌంటింగ్ మొదలు పెడతామని, మొత్తం 2.45 లక్షల వరకు ఓట్లు ఉన్నాయి. కాబట్టి కౌంటింగ్ 10, 11 రౌండ్లు వచ్చే అవకాశ: ఉందని, ఒక్కో రౌండ్ కౌంటింగ్ 2:30 గంటల నుంచి 3 గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. డిటైల్డ్ కౌంటింగ్ మొదలై 24 గటల తర్వాత 17వ తేది సాయంత్రం నాటికి మొదటి ప్రాధాన్యత ప్రకారం కోటా వచ్చిందా లేదా అనే చెప్పగలుగుతామన్నారు. కోటా రాని పక్షంలో ఎలిమినేషన్ మొదలవుతాయని, ఎలిమినేషన్స్ మొదలయ్యే కొద్ది కోటాకి ఎంత గ్యాప్ ఉందో చూసుకుని పలు రౌండ్ల ఎలిమినేషన్‌లో ఫలితం వచ్చే అవకాశం ఉందన్నారు. గ్యాప్ ఎక్కువగా ఉంటే ఎక్కువ మంది అభ్యర్థులు ఎలిమినే షన్స్ అయితేనే కోటా వచ్చే అవకాశం ఉందన్నారు. పట్టభద్రల నియోజక వర్గానికి సంబంధించి కౌంటింగ్ మొదలైన మూడవరోజు మధ్యాహ్నం నుంచి సాయంత్రంలోపు ఫలితం ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లు తక్కువగా ఉన్నాయి. కాబట్టి ఒక రోజులోనే కౌంటింగ్ పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. కౌంటింగ్ హాల్‌లో ఎన్ని టేబుల్స్ పడితే అన్ని టేబుల్స్ ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చి కౌంటింగ్ సూపర్‌వైజర్‌తోపాటు మైక్రో అబ్జర్వర్‌ని, ముగ్గురు అసిస్టెంట్లను ఇవ్వడం జరిగిందని, సిబ్బందికి పేపర్లను మడత పెట్టడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, సిపిఓ ప్రేమచంద్, ఆర్డిఓలు నిశాత్‌రెడ్డి, మధుసూధన్, రవీంద్ర, తిప్పేనా యక్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, స్పెష్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్‌లో విజేత ఎవరో..

## - నేడు ఓట్ల లెక్కింపు



వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి



టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో**

అందరి కళ్లు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంపై పడింది. ఓట్ల లెక్కింపు గురువారం ఉదయం ప్రారంభం అవుతున్నా శుక్రవారం రాత్రికి ఫలితాలు వెల్లడి అయ్యే అవకాశం ఉంది. గ్రాడ్యుయేట్ స్థానానికి వైసిపి తరుపున వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి తరుపున భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ తరుపున పోతుల నాగరాజు పోటీ చేశారు. ఎన్నికల బరిలో 49 మంది ఉన్నా ఈ ముగ్గురి మధ్యనే రసవత్తర పోటీ నడిచింది. ఎవరి అంచనాలతోవారు ధీమాతో ఉన్నారు. రెండు రోజుల్లో గ్రాడ్యుయేట్‌ల భవితవ్యం తేలనుంది. ఓటర్ దేవుళ్లు ఎవరి వైపు మొగ్గు చూపుతున్నారో వేచి చూడాల్సిందే.

# సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆలూరు దంపతులు

**శింగనమల, మార్చి 15 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం అసెంబ్లీ ఆవరణంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.



వైఎస్ జగన్‌తో ఆలూరు దంపతులు

# గెలుపు ఎవరిదో.. నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం

## - గెలుపుపై అభ్యర్థుల ధీమా - ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**అనంతపురం సిటీ, మార్చి 15 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో గెలుపు ఎవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 49 మంది ఎన్నికల బరిలో నిలిచారు. 6 జిల్లాల పరిధిలో 2,44,307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 24 టేబుళ్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 25,884 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కౌంటింగ్ కోసం 14 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 25,884 మంది ఓటు హక్కు వినియోగించుకోవంతో గురువారం సాయంత్రంలోపు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరైనా గెలిచారా లేదా అన్నది నిర్ణయం తేలే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం ఓట్లు రాకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ మొదలైనప్పటికీ ఒకరోజులోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం తేలనుంది. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2 నుంచి 3 రోజులు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే పట్టభద్రులు స్థానానికి సంబంధించి వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఇందులో పోతల నాగరాజు, వెన్నపూస రవీంద్రరెడ్డి మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ ఉన్నట్లు భావిస్తున్నారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైసీపీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డితోపాటు, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో రెండో ప్రాధాన్యత ఓట్లు గెలుపు ఓటములు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థులు ముందుగా కేవలం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. అత్యధిక మంది ఓ టర్లు కూడా తాము ఎవరికైతే ఓటు వేయాలో వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఓ టు వేసి రెండు మూడు ప్రాధాన్యత ఓట్లపై ఆసక్తి కనబర్చినట్లు తెలుస్తోంది. దీంతో మొదటి ప్రాధాన్యత ఓట్లలోనే ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉన్నట్లు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి వారు తామే గెలుపొందుతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘంగా జరిగే ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని మూడు బ్యాచులుగా నియమించి నిరంతరాయంగా కౌంటింగ్ నిర్వహించేలా దాదాపు 400 మంది సిబ్బందిని పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు బ్యాచులను ఏర్పాటు చేసి 167 మంది సిబ్బందిని కౌంటింగ్ కోసం నియమించారు. కేంద్రంలోని ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షించారు. మరోవైపు కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎ స్పీ పక్కీరప్ప ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల కౌంటింగ్ జరిగే జెఎన్‌టియు ప్రాంగణాన్ని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల ప్రక్రియపై ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సాయిట్రస్టు ఆధ్వర్యంలో అనంత ఆదర్శ మహిళలకు సన్మానం

## - మహిళల అభివృద్ధికి ఆకాశమే హద్దు - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో**

దేశ జనాభాలో సగం ఉన్నటువంటి మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అవుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ బోయ గిరిజమ్మ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ క్యాంపు ఆఫీసులో సాయిట్రస్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వంను పురస్కరించుకుని మనం ఫౌండేషన్ వారు జాతీయ స్థాయిలో 100 మంది వివిధ రంగాలలో విశేష ప్రతిభను కనబర్చిన మహిళలకు ప్రశంసా పత్రాలను అందించారు. అందులో భాగంగా అనంతపురం సాయి ట్రస్టుకు చెందిన ముగ్గురుమహిళలు ఆశ్వత్తం, పద్మలత, శంకర సుధామణి, నిచ్చెనమెట్ల శ్వేత, రాఘవేంద్ర ఎంపిక కాగా వారిని ప్ర శంస పత్రంతో పాటు శాలువాతో ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తు న్నారని ప్రతి రోజు మహి ళలకు ఒక పండగేనని సామా న్య గృహిణిగా ఉన్నా తమ రాజ కీయరంగంలో జగన్ మోహ న్‌రెడ్డి కృషితో జిల్లా పరిషత్ చైర్మన్‌గా అయ్యానని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెదద పీట వేసిందని ఆమె అన్నా రు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

4లో...

# సర్వదోషాలను పోగొట్టే సుబ్రహ్మణ్యుడు

# పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే యువగళం పాదయాత్ర

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

# 10వ తరగతిపరీక్షల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

## రెండు ఆటోలకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని దుండగులు

-ఒక ఆటో పూర్తిగా దగ్ధం - రూ.1.20 లక్షల నష్టం



కాలిపోయిన ఆటో

**గోరంట్ల, మార్చి 15 ప్రభాతవార్త**

పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో రెండు ఆటోలకు నిప్పుపెట్టిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అర్ధరాత్రి సమయంలో రెండు ఆటోలకు నిప్పంటించగా ఒక అటో పూర్తిగా కాలిబూడిద అవగా మరొక ఆటో పాక్షికంగా కాలినట్లు ఆటో కార్మికులు తెలిపారు. గోరంట్ల పట్టణంలోని సాయిబాబా ట్యాంకు సమీపంలో ఎస్సి కాలనీ మక్కా మసీదువీధిలో అద్దె ఇంటిలో నివాసం వుంటున్న మహబూబ్‌బాష కుమారుడు రెహమాన్ అప్పు చేసి ఆటో కొనుగోలు చేసి రాత్రింబవళ్లు కష్టపడి ఆటో తోలుకుంటూ తన కుటుంబాన్ని కష్టతరంగా నెట్టుకొస్తున్నాడు. ఆటోను రాత్రి సమయంలో ఇంటి ముంగిట పెట్టేవాడని అతనితో పాటు అక్కడున్న ఆటో కార్మికులు దాదాపు ఐదారు ఆటోలు అక్కడే రాత్రిపూట పెట్టేవారని యదాతథంగా రాత్రి కూడా అక్కడే పెట్టగా మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలకు నిప్పు పెట్టగా కాలిన వాసన రావడంతో రెహమాన్ పక్కింటి వారు లేచి చూసేసరికి ఒక ఆటో పూర్తిగా కాలిపోయిందని, పక్కనున్న షాకీర్ ఆటోకు సీటు మాత్రమే కాలిందని ఆంతలో నీటితో మంటలు ఆర్పామని నిరుపేద ఆటో కార్మికుడైన రెహమాన్ ఆటో మాత్రం పూర్తిగా కాలిపోయింది. ఉన్న ఆటో కాలిపోవడంతో భార్య, పిల్లల జీవనం కొనసాగేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేశాడు. 80 వేల రూపాయల వరకు అప్పులు చేసి తీసుకున్న ఆటో పూర్తిగా కాలిపోయిందని బాధితుడు రెహమాన్ తెలిపాడు. గత నెల క్రితం కూడా ఆటో టాప్ సీట్లు కోసి వేసి ఇంజన్‌లో మట్టి పోసినట్లు తరువాత మరమ్మతులు చేయించుకుని, నిన్నటి రోజు పిల్లలకు ఆరోగ్యం బాగలేకపోవడంతో హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చూపించుకుని రాత్రి 9 గంటలకు వచ్చామని, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న మాలాంటి నిరుపేదలకు ఇలాంటి సంఘటన జరిగితే మేమెలా బ్రతికేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం అందించాలని రెహమాన్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎస్సై లావణ్య

**అగళి, మార్చి 15 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న దేశ వ్యాప్తంగా నిర్వహించారు. మహిళా వారోత్సవాల్లో భాగంగా అగళి మండలంలో సైతం డిఆర్‌డిఎ వెలుగు సంఘాల మహిళలు అగళి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎస్సై లావణ య, అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. మహిళా విద్యావంతురాలు అయితే ఆ కుటుంబమే కాక ఆ గ్రామం, ఆ రాష్ట్రం ఆదేశం అభివృద్ధి చెందుతుందని ఆ విధంగా మహిళలు తమ పాత్రలను నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేష్, టిసిలు నరసింహామూర్తి, అంజయ్య, త్రివేణి మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శిలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ అధ్యక్షులుగా హరికృష్ణ





హరి కృష్ణ, శ్రీనివాస్ వర్మ

**అగళి, మార్చి 15 ప్రభాతవార్త**

అగళి మండలంలోని ఉపాధ్యాయులు యుటిఎఫ్ (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ) మండల అధ్యక్షులుగా హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ వర్మను, గౌరవాధ్యక్షులుగా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా శివశంకర్, సునీత, కోశాధికారిగా సుమిత్రమ్మ, కార్యదర్శిలుగా శివశంకర్, షేక్షావలి, లలిత, అమర్‌నాథ్, ఆదినారాయణ, నరేష్‌నాయక్, రవిగౌడ, కార్తిక్, ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నట్లు జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు బూతన్న, కార్యదర్శి హరికృష్ణలు తెలిపారు తెలిపారు. ఎప్పుడూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వీరు కృషి చేస్తారని వారు తెలిపారు.

## జెడిఎస్ పార్టీలో 160 కుటుంబాలు చేరిక



జెడిఎస్ పార్టీలో చేరిన హమాలీల కుటుంబాలు

**పావగడ, మార్చి 15 ప్రభాతవార్త**

పావగడ పట్టణంలోని 160 హమాలీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప సమక్షంలో జెడిఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం కార్యదర్శి ఈరన్న మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని కానీ మా సమస్యల కోసం ఇంత వరకు స్పందించలేదన్నారు. అంతేకాక జెడిఎస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి జెడిఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జెడిఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌సి అంజినప్ప, తిమ్మారెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షుడు నారాయణప్ప, తాలూకా జెడిఎస్ పార్టీ అధ్యక్షురాలు బలరామిరెడ్డి, మను, జి.ఏ.వెంకటేష్, గడ్డం తిమ్మరాజు, కావలిగెరె రామాంజినప్ప, అక్కులప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 7.31 కోట్లకు సామాజిక తనిఖీ

**అగళి, మార్చి 15 ప్రభాతవార్త**

2021-22 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన 7.31 కోట్లకు సామాజిక తనిఖీ త్వరలో జరుగుతుందని ఏపిఓ శివన్న తెలిపారు. ఇందులో 5.49 లక్షలు కూలీలకు, 1.64 లక్షలు మెటీరియల్ పేమెంట్‌కు బిల్లులు ఇచ్చినట్లు తెలిపారు. డిఆర్‌పిలు, ఇతర సిబ్బంది ఫీల్డ్‌లోకి వెళ్లి పనులు ఎలా జరిగాయి, పనులు జరిగాయా లేదా, జరిగి ఉంటే సక్రమంగా జరిగాయా అన్నది తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మహిళలకు ముఖ్యమంత్రి జగన్ పెద్ద పీట

- రాష్ట్ర కుంచిటి కార్పొరేషన్ చైర్ పర్సన్ డా. నళిని




మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, మార్చి 15 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఏపియం తిప్పన్న ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మపర్సన్ డాక్టర్, నళిని రంగేగౌడ్ ఎంపిడిఓ మునిస్వామి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ నళిని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడంతోపాటు రాజకీయాల్లో అనేక పదవులు ఇచ్చి పెద్ద పీట వేశారన్నారు. మహిళలు ఆర్థిక, సామాజికంగా బలపడటానికి ప్రభుత్వం అనేక విధాలుగా ఆదుకోవాడంతోపాటు ఆర్థిక చేయూత అందించి కృషి చేస్తోందని ఆమె తెలిపారు. ప్రతి పనిలో మహిళలేపై చేయి సాధించాలన్న ఉద్దేశ్యంతో పురుషులకు సమానంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించి ముఖ్యమంత్రి జగన్ దేశ వ్యాప్తంగా మన్ననలు పొందారని ఆమె తెలిపారు. సంఘాలకు వివిధ రకాల రుణాలను బ్యాంకులకు సక్రమంగా చెల్లించి కుటుంబాలను పోషించుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో డైరెక్టర్ గగణగౌడ్, స్త్రీ నిధి మేనేజర్ పద్మావతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లీలావతి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మానం చేశారు.

## నేడు దొడగట్టమ్మ, కరియమ్మ దేవతలకు మండల పూజా కార్యక్రమం

**అమరాపురం, మార్చి 15 ప్రభతవార్త**



దేవతా మూర్తులు

మండల పరిధిలో ఆలుకూరు గ్రామంలో వెలసిన దొడగట్టమ్మ, కరియమ్మల దేవతా మూర్తులకు గురువారం మండల పూజా కార్యక్రమాని ్న వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటి అధ్యక్షులు హలుకూరు కాంతరాజ్, కార్యదర్శి పేలుబండ రామన్న, దేవాలయ ప్రధాన అర్చకులు గురుదేవప్ప లు తెలిపారు. గురువారం జరిగే మండల పూజా కార్యక్రమంలో అమ్మవారి దేవతా విగ్రహాల ప్రతిష్టాపన, ఆలయ నూతన శిఖర ప్రతిష్టాపన పూర్తి 48 రోజులు పూర్తి కావడంతో మండల పూజా కార్యక్రమం అమ్మవారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విచ్చేసిన భక్తాదులకు పేలుబండ గ్రామంలోని జెల్దేనార్ వంశస్తులచే అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కార్యదర్శి పేలుబండ రామన్న తెలిపారు.

## పాఠశాలలను తనిఖీ నిర్వహించిన విద్యాశాఖ అధికారి

**అమరాపురం, మార్చి 15 ప్రభాతవార్త**



తనిఖీ నిర్వహిస్తున్న ఏంఈవో

మండలంలోని వి. ఆగ్రహారం ప్రాథమిక పాఠశాల వలస ఎస్సీ కాలనీ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి గాజుల సత్యనారాయణ బుధవారం ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం భోజనాలను అందించాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. అదే విధంగా పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేయడంతోపాటు పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు కార్యక్రమాలను పరిశీలించారు. అదే విధంగా లెసన్ ప్లాన్ డైరీలు, వర్ బుక్కులు, సిలబస్‌తోపాటు ఎప్ఏ 4 జవాబు ప్రశ్నాలు, మార్కుల జాబితాను పరిశీలించారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- స్త్రీ సంఘాల ఒక్కట తాలూకా అధ్యక్షురాలు జయమ్మ



సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మహిళా సంఘం నాయకులు

**పావగడ, మార్చి 15 ప్రభాతవార్త**

సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని స్త్రీ సంఘాల ఒక్కూట తాలూకా అధ్యక్షురాలు జయమ్మ పేర్కొన్నారు. బుధవారం తిరుమణిలోని ఆంజినేయస్వామి దేవస్థానంలో టాటా సోలార్ కంపెనీ, సంఘమిత్ర సంస్థ సహకారంతో హెల్ప్ట్రస్టు ఆధ్వర్యంలో ఏర ఆపటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. టాటా సోలార్ కంపెనీ, సంఘమిత్ర సంస్థల సహకారంతో శ్రమించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. హెల్ప్ ట్రస్టు అధ్యక్షులు స్వామినాయక్ మాట్లాడుతూ.. తిరుమణి, వల్లూరు గ్రామ పంచాయితీలలో 20 మహిళా సంఘాలను ఎన్నుకుని మహిళలకు కుట్టు మిషన్, పుట్టగొడుగుల పెంపకం, పాల ఉత్పత్తి, గొర్రెలు, కోళ్ల పెంపకం, బ్యూటీ పార్లర్, కిరాణ్యా అంగడి, మొబైల్, కంప్యూటర్ల రిపేరి ఇంకా తదితర వాటిల్లో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణతో పాటు బ్యాంకుల నుంచి కానీ సంఘ మిత్ర సంస్థ నుంచి కానీ రుణాలను కూడా మంజూరు చేస్తామన్నారు. ఇంతకు మునుపు సిద్దార్థ కన్‌స్ట్రక్షన్ సహకారంతో మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించి 60 కుట్టుమిన్లను ఉచితంగా పంపిణీ చేసి మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలోవల్లూరు గ్రామ పంచాయితీ అధ్యక్షులు లక్ష్మిదేవి, తిరుమణి గ్రామ పంచాయితీ అధ్యక్షురాలు మంజుల, నాగలక్ష్మి, టాటా సోలార్ కంపెనీ అరముగమ్, రమణగౌడ్, సంఘమిత్ర సంస్థ సంతోష్, కెనరా బ్యాంకు మేనేజర్ భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**అగళి, మార్చి 15 ప్రభాతవార్త**

అగళి ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎగ్జామినేషన్ చీఫ్ చక్రధర్ తెలిపారు. అగళి ఆదర్శ పాఠశాల కెజిబివి పాఠశాల విద్యార్థులతోపాటు, గుప్తా కళాశాల విద్యార్థులు రొళ్ల మురళీ కళాశాల విద్యార్థులు, రొళ్ల కెజిబివి కళాశాల విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. 199 మంది విద్యార్థులకుగాను 191 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 27కు 27 మంది పరీక్షలకు హాజరైనట్లు డిపార్ట్‌మెంటల్ అధికారి సుమన్‌నాయక్, మహేష్, చీఫ్ చక్రధర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ లావణ్య గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించండి



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఓ మీనాక్షి

**కొత్తచెరువు, మార్చి 15, ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల పరిధిలోని బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వారి స్వగృహాలను నైట్ విజన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి సందర్శించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో జరగబోయే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు డిఇఓ సూచించారు. మొబైల్‌లు, టివిలకు దూరంగా ఉంటూ ఎక్కువగామోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థులను బయట తిరగనివ్వకుండా క్రమశిక్షణతో చదువుపై పూర్తీ స్థాయిలో దృష్టి కేంద్రీకరించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై 17న చలో కలెక్టరేట్



కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

**పుట్టపర్తి టౌన్, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 17న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్(సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు చలో కలెక్టరేట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు, రిస్క్ అలవెన్స్‌లు చదువుకున్న వారికి ప్రమోషన్లు తదితర సమస్యలను ప్రస్తుతం శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోనే చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగ్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నాలుగేళ్ళు అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఈ నెల 17న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామన్నారు. ఫేస్ రికాగ్నజేషన్ విధానాన్ని తొలగించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గౌస్‌లాజం, యూనియన్ నాయకులు గోవిందు, పెద్దన్న, నాగార్జున, రామయ్య, ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు రహణ, రమేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేద్దాం

- మరణానంతరం జీవిద్దాం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**హిందూపురం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త**

అవయవ దానం ద్వారా ఒకరు మరణించిన తరువాత పది మందిలో జీవించవచ్చని ఇలా కొన్ని కుటుంబాల్లో ఆనందం నింపవచ్చని స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు అన్నారు. చైతన్య గంగిరెడ్డి, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, దనపురం వెంకటరామిరెడ్డిలు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏటా అవసరమైన సమయానికి అవయవాలు అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అవయవదానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు.

## బాలిక అదృశ్యం



జయశ్రీ

**కొత్తచెరువు,మార్చి 15, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువుకు చెందిన ఈడిగ చంద్రమోహన్ కుమార్తె ఈడిగ జయశ్రీ అను 16 సంవత్సరాలు బాలిక అదృశ్యమైనట్లు ఆమె తండ్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జయశ్రీ మంగళవారం ఉదయం 09:00 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి రాలేదని, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వెతికిన ప్రయోజనం లేకపోయిందన్నారు. బయటకు వెళ్ళే టప్పుడు నలుపురంగు ప్యాంటు, పసుపు, నలుపు డిజైన్ కలిగిన టాప్ ధరించి ఉన్నట్లు తెలియజేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, బాలిక వివరాలు తెలిస్తే ఫోన్ నెంబర్ 9440796838 కొత్తచెరువు ఎస్ఐకు సమాచారం అందించాలన్నారు.

## గర్భవతులకు శ్రీమంత కార్యక్రమం



శ్రీమంత కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**శెట్టూరు, మార్చి 15 ప్రభాతవార్త**

శెట్టూరు మండలంలోని అడవిగొల్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తికేయ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు తమ గర్భావది కాలంలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అదే విధంగా అంగన్‌వాడీ సెంటర్ ద్వారా ఇచ్చే అదపు ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు శ్రీమంతం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిన్, హెల్త్ అసిస్టెంట్ జాన్‌సన్, ఎఎన్ఎం రోజా, అంగన్‌వాడీ కార్యకర్త జానకీ, ఆశా కార్యకర్త కామాక్షజ, హెల్పర్ రామాంజినమ్మ, గర్భవతులు పాల్గొన్నారు.

## 'యువగళం' పాదయాత్ర ప్రతిష్టాత్మకం

- సిఎం కుర్చీతో పాటు లోకేష్ పాదయాత్రపై గురిపెట్టాలి
- పరిటాల శ్రీరాం కార్యకర్తలకు పిలుపు




మాట్లాడుతున్న పరిటాల శ్రీరాం

**ధర్మవరం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త**



హాజరైన కార్యకర్తలు

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. బుధవారం ధర్మవరంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న శ్రీ సత్యసాయి జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో లోకేష్ యాత్రకు ఘనంగా స్వాగతం పలికేందుకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మరో వారం రోజుల్లో ధర్మవరం నియోజకవర్గంలో యాత్ర ప్రవేశించే అవకాశం ఉందన్నారు. ధర్మవరంలో లోకేష్ పాదయాత్ర పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో ఎంత ఘనంగా జరుగుతుందోనని జిల్లా వాసులు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. సిఎం కుర్చీ సాధనతో పాటు లోకేష్ పాదయాత్ర విజయవంతంపై కార్యకర్తలు, నాయకులు గురిపెట్టాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో గుర్తుండిపోయేలా అందరూ ముక్కున వేలేసుకునేలా యాత్రను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ విషయంలో మనపైన పెద్ద బాద్యత ఉందని అందరూ గమనించాలన్నారు. ప్రతివార్డు, ప్రతి పల్లెనుండి జనసమీకరణ చేయాలని ఆయన సూచించారు. పాదయాత్ర నిర్వహణపై ప్రజల్లో ఉత్సాహం ఉందని, దాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. టిడిపిలో చేరేందుకు జనం ఉద్యుక్తులు అవుతున్నారని కలిసి వచ్చేవారిపై కార్యకర్తలు గురిపెట్టాలని ఆయన సూచించారు. వైసిపి వ్యతిరేకులను ఆకర్షించాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతతో ఎంఎల్ఎలను సైతం ఎదిరించేందుకు జనం ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలు, మండలాలు, వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి జనసమీకరణకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆయన కోరారు. జనంలో మార్పు మొదలైందని, అయినప్పటికీ నిర్లక్ష్యంవీడి రాబోయే యుద్దానికి సంసిద్ధంకావాలని ఆయన కోరారు. కులాలవారిగా సామాజిక సమస్యలను లోకేష్ దృష్టికి అర్జీల రూపంలో తీసుకవచ్చేందుకు శ్రద్ధచూపాలన్నారు. నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళానికి పరిటాల యువసేన తోడైతే పాద యాత్ర అదిరిపోతుందన్నారు. టిడిపికి కంచుకోటగా ఉన్న ధర్మవరంలో తిరిగి టిడిపి జెండాను ఆవిష్కరించాలని వారు అన్నారు. గ్రూపులు వద్దని, సమిష్టి కృషితో నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు కమతం కాటమయ్య, వేణుగోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మయ్య, రామాంజినేయులు, పరిసే సుధాకర్, మహేష్‌చౌదరి, మదనాపు పోతులయ్య, రమేష్‌బాబు, చారుగుండ్ల ఓబిలేసు, సాహేబీ, ముత్యాలప్ప, గడ్డం కుళ్ళాయప్ప, ఫణికుమార్, బోయరవిచంద్ర, గొట్లూరు శ్రీనివాసులు, కూచిరాము, ప్రభాకర్, బీబీ, కాచర్ల కంచన్న, రంగయ్యలు మాట్లాడారు. పెద్దఎత్తున కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## స్త్రీ లేనిదే సృష్టి లేదు : ఎంపిడిఓ రామానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రామానాయక్

**తలుపుల,మార్చి15,ప్రభాతవార్త**

స్త్రీ లేనిదే సృష్టి లేదని ఎంపిడిఓ రామానాయక్ తెలిపారు. బుదవారం స్థానిక జీవనజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో ఎపియం బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జా తీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఎంపిడిఓ రామానాయక్ ఈఓఈఆర్‌డి శకుంతల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది. మహిళా సాదికారతను వారి యొక్క హక్కులను గుర్తు చేసే ఒక ముఖ్యమైన రోజు మొట్టమొదటి మహిళా దినోత్సవం 1909 సంవత్సరం ఫిబ్రవరి 28న న్యూయార్క్ నగరంలో జరిగింది. అప్పుడు దీనిని మార్చి 8న నిర్వహించే విదంగా జరుపుకోవాలని నిర్వహించారు. మహిళల హక్కుల పట్ల అవగాహన కల్పించడం, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతకు వ్యతిరేకంగా మహిళలకు తక్కువ పని గంటలు మెరుగైన జీతం, ఓటు హక్కు కోసం 15వేలు మంది మహిళలు మహిళా ప్రదర్శన నిర్వహించారు. వారి యొక్క హక్కులను అమలు చేస్తూ మార్చి 8న అంతార్జాతీయ మహిళా దినోత్సావాన్ని జరుపుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## యువగళంను విజయవంతం చేయండి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

**కదిరి, మార్చి 15 ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్రను కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ మహిళా విభాగం నాయకురాలు, టీడీపీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా విజయవంతంగా చేయాలని మాజీ ఎమ్మెల్యే కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. మార్చి 18వ తేదిన నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉదయం 8 గటలకు కదిరి నియోజకవర్గంలోని చీకటి మానేపల్లిలో ప్రారంభం అవుతుందన్నారు. తనకల్లుమండలం నుంచి జ్ఞాన సానివారి పల్లి తవలం, వీచినవారి పల్లి, టి.సదుం, కొక్కంటి క్రాస్, బాలసముద్రంలో 18వ తేదిన ముగిసి నల్లచెరువు మండలంలో రాత్రి బస చేయడం జరుగుతుందన్నారు. అనంతరం 19వ తేదిన నల్లచెరువు మండలం చిన్న పిల్లోల పల్లి గ్రామంలో పాదయాత్ర ఉదయం 8 గంటలకు ప్రారంభమై నల్ల చెరువు పాత రైల్వే స్టేషన్‌లో లోకేష్ అడుగు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాట్నాలపల్లిలో 600 కిలోమీటర్ల పాదయాత్ర ముగుస్తుందన్నారు. అక్కడ 600 కిలోమీటర్లునడిచిన గుర్తుగా మైలు రాయిని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జోగన్నపేటలో రాత్రి బస చేయడం జరుగుతుందన్నారు. మార్చి 20న ఉదయం 8 గంటలకు జోగన్న పేట నుంచి పాదయాత్ర ప్రారంభమై, ఆర్డిఓ ఆఫీసు వద్ద రాత్రి లోకేష్ బస చేయడం జరుగుతుందన్నారు. 20వ తేదిన ఆర్డిఓ కార్యాలయం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభమై కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు వద్ద 1:30 గంటలకు ముగుస్తుందన్నారు. అనంతరం పుట్టపర్తి నియోజకవర్గంలోని పులగంపల్లి, మిట్టప్లి, ఇనగలూరు పంచాయితీలో రాత్రి లోకేష్ బస చేయడం జరుగుతుందన్నారు. కావుర టీడీపీ శ్రేణులు ఈ యువగళం పాదయాత్రను ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతం చేయాలని కందికుంట పేరుపేరునా అందరినీ కోరారు.

04ATP15_04ATP15.qxd 15-03-2023 PM 11:04 Page 1



# సర్పదోషాలను పోగొట్టే సుబ్రహ్మణ్యుడు

**- దేశంలో మరెక్కడ జరగని అరుదైన వింత ఘటన - చిరుధాన్యాలైన కొర్రలను తొక్కితే సర్పం ప్రత్యక్షం - మహిళ కడుపులో బాలిక సర్పం కవలలు జననం - 15 దశాబ్దాలు క్రితం నిర్మితమైన ఈ దివ్య క్షేత్రం - నాడుకడు దుర్భర శిథిలావస్థలో మగ్గేది - ఎన్నో ప్రాణాలను కాపాడిన పాసిన పాయస నైవేద్యం -రూ.3 లక్షల వ్యయంతో పునరుద్ధరించిన వితరణ దాత గుప్తా**




కుందుర్పిలో కొలువు దీరిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వెలిసిన దృశ్యాలు

కుందుర్పి, మార్చి 15 ప్రభాతవార్త

సమాజంలో మానవ వ్యక్తులకు సోకిన సర్పదోషాలను పోగొట్టే సుబ్రహ్మణ్యుడుగా కుందుర్పి గ్రామంలో వెలసిన అతి పురాతన దేవాలయమే సర్ప రూప సుబ్రహ్మణ్యుడుగా కుందుర్పి గ్రామంలో వెలసిన అతి పురాతన దేవాలయమే సర్పరూప సుబ్రహ్మణ్యు డుగా ఈ క్షేత్రంలో విరాజిల్లుతున్నాడు. ఈ సుబ్రహ్మణ్య చరిత్ర నేపథ్యంలోకి వెళితే.. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో దక్షిణ దిశగా, ఉత్తర ముఖ ద్వారంతో స్వామి క్షేత్రం వెలసింది. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా గొప్ప మహిమాన్వితుడుగా స్వామి విరాజిల్లుతున్నాడు. అనం తపురంజిల్లాకు 90 కిలోమీటర్ల దూరంలో మం డల కేంద్రం అయిన కుందుర్పి గ్రామం కలదు. 1869లో జనవరి 9న కుందుర్పి గ్రామంలో బ్రాహ్మణుల కరణం వంశస్తుల కుటుంబంకు చెందిన వారి స్వగృహంలో ఓ మాతృ మూర్తికి తొలుత నాగసర్పంతోపాటు ద్వితీ యంగా బాలిక ఇరువురు కవలు పిల్లలుగా సంతానం కలిగినది. దేశంలో ఇంత వరకు ఎక్కడ ఏ గ్రామంలోను మహిళా కడుపులో సర్పం, బాలిక ఇరువురును కవలలు జన్మించిన వింత అరుదైన ఘటన ఇంత వరకు ఎక్కడ జన్మించిన ఇలాంటి అరుదైన సంఘటన కుందుర్పి గ్రామంలో ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగు చూసింది. కరణాల ఇంటిలో ఆ సర్పం ఇంతింతై వటుడింతై అన్న చందంగా సర్పం పెద్దదైంది. ఆ ఇంటిలో పిల్లలతోపాటు నాగసర్పం పడగ విప్పి ఉయ్యాలలో ఆట పాటలకు అనుగుణంగా ఆడుతూ ఉండేదని గ్రామ పూర్వ పెద్దలు పేర్కొన్నారు. నాగప్ప అని పిలిస్తే పలికే వచ్చేవాడు నాగప్ప స్వామి అని, ఈ క్రమంలోని పలు ఏళ్లు ఇలా గడిచింది. కరణం వంశస్తులు చిరుధాన్యాల అయిన కొర్రలును వారు ముట్టిన వాటిని కాలితో తొక్కిన ఆ పదమును కొర్రలని నోటితో ఉచ్చరించిన సర్పం ప్రత్యే క్షంగా కనిపించడం తథ్యం. ఒక రోజు శ్రావణ మాసం రాగా ఆ రోజే నాగుల చవితి ఆ దినమే పుట్టుకు నాగేంద్రుడి చీరాభిషేకం చేసే ఆచారం పూజించడం కరణ వంశస్తులకు ఆనవాయితీగా ప్రతి ఏడాది వస్తుంది. అనంతరం పంచమి దినం గరుడ పంచమి ఆరోజే వర్షం కురుస్తుండగా కారు చీకట్లు కమ్ముకుని ఉంది. ఆనాడు ఇంట్లో దీపాలు వెలిగింఇ ఆ వెలుతురు లోనే ప్రజలు జీవనమును నెట్టుకొచ్చే వారు. ఆ రోజు ఇంట్లో వంటగది పూర్తి గా కటిక చీకటి నెలకొంది. చవితి పర్వదినం సందర్భంగా ఇంటిలో వంటావా ర్పులు నాగప్పకు నైవేద్య ప్రసాదం సమర్పించడానికి కొర్రలతో పాయసం తయారు చేస్తున్నారు. ఆ రోజు వర్షం పడగా తీవ్ర చలి అధికంగా ఉంది. సర్పం ఇంట్లోనే ఉండి సర్పం ఇంట్లో ఉన్న పొయ్యి వద్దకు వెళ్లి క్లుప్తంగా పలు చుట్టలను చుట్టుకుని పండుకుంది. ఫలితంగా పాయసం పూర్తికాగానే కిందకు పాత్ర దించుతున్న తరుణంలో చీకటిలోఉన్న సర్పంపై వేడిగా కాలుతున్న పాత్రను వ్యక్తులు పెట్టడం జరిగింది. దీతో పాయసం వేడివేడిగా ఉన్నందున పాత్రలలో సర ్పం విషయం చిమ్ముతూ మృత్యువాత పడింది. నేటితో కరణం వంశస్తులు ఇంటిలో కొర్రలను ముడితే కానీ ఆ పదాన్ని ఉచ్చరించిన సర్పం, విషయ పురుగులు, తేలు, ఇలా ఏదో ఒకటి ప్రత్యక్షంగా కనిపించడం సత్యం అని తెలుస్తుంది. ఆ సర్పం ఇంట్లో ఏనాడు ఎవరికి హాని కలిగించకుండా సందర్శించడం నిత్యకృత్యంగా నెలకొనేలా కొనసాగేదని తెలిపారు. సర్పం మృతితో ఆ కుటుంబం దు:ఖ సాగరంలో మునిగి తేలుతు న్న తరుణంలో ఓ పిల్లవాడికి స్వామి వారు స్వప్న రూపంలో వచ్చి తన ఆయుషు ఇంతే ఉందని, మీరు ఎవరు నా గురించి దిగ్భ్రాంతి చెందవద్దని, సూచించి వెళ్లిపోయినట్లు ఆ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆ నైవేద్యంను మీరు ఎవరు భుజించ వద్దని హితవు పలికి, ఎవరైనా సరే ఎలాంటి విషపురుగులు వ్యక్తులకు కరిచినా, పాయసం పాత్రలో ఉన్న, పాచి ముం దును, మజ్జిగలో కాస్త మిశ్రమం చేసి సర్పం కాటు తగిలిన ఆ వ్యక్తికి తాపితే ఆ వ్యక్తి వెంటనే వాంతులు అయి నివారణకు దివ్య ఔషదంగా పాశ మందు దోహద పడుతుందని తెలిపారు. ఇలా ఎంతో మంది వ్యక్తులు పాముకాటుకు నుంచి విముక్తి పొంది, మండలంలో ఎన్నో ప్రాణాలతో బ్రతికి నేటికీ సురక్షితంగా బయటపడిన వారు అనేక మంది అనారోగ్యంగా జీవిస్తారు. మృతి చెందిన సర్పాన్ని గ్రామ చివర ఉన్నన పాఠ శాల వెనక భాగంలో ఖననం చేశారు. అనంతరం నాగప్ప చెల్లెలు బాలిక సైతం సర్పం మృతిచెందిన పక్షం రోజులకే మృతి చెందింది. దీంతో సర్పంచు ఖననంచేసిన చోటే ఉత్తరదిశగా రాతితో స్మారక చిహ్నమైన దేవాలయం నిర్మించి అక్కడ ఎన్నో వందలాది రాతి శిలలు నాగులను నిర్మించారు. ఆ కుటుంబ సభ్యులు నాగులను ప్రతిష్టించారు. ఈ క్షేత్రంఎదుటనే నాగప్ప చెల్లెలు బాలిక సమాధిని నిర్మించారు. కాగా ఈ దేవాలయంలోనే సర్పం ఖననం చేసిన చోటే పుట్ట వెలసి దినదిన అభివృద్ధి చెందడం మరో విశేషం. గతంలో పూజలు, దీపారాధన నోచుకోక దుర్భర స్థితిలో నెలకొన్నది. నాడునేడు ఈ క్షేత్రం సుందర దేవాలయంగా ఈ స్వామి వారికి నిత్య పూజలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య దీపారాధన నోచుకోనిలా పూరవ వైభవం మహర్ధవతో ఈ క్షేత్రం శోభిల్లుతుంది. కాలక్రమేణా ఆ దేవాలయం ఆనాడు శిథిలవస్థకి చేరుకోగా కరణం కుటుంబ వంశీయులు సర్వే నెంబర్ 259లో 13 ఎకరాల విస్తీర్ణం భూమి ఇదే గ్రామవాసి, దివంగత, కురుబ, గుండప్ప, అనే వ్యక్తికి తొమ్మిది సెంట్లు మినహా, విక్రయించినట్లు గ్రామ పెద్దల నుంచి సమాచారం. కారణాల ఇల్లు సింహ అయువుతో నిర్మించినారు ఆనాడు. కాగా ఇక్కడ కోపంతో ఎవరైనా సర్వే, నరికి నరికేవాడు వచ్చినా శాంతిచి తగ్గాల్సిందే. ఆ ఇంటిలో సర్పం నిత్యం సంచరించేది. ఆ స్థలం చాలా శక్తివంతమైనది పవిత్రమైనది. ఆ స్థలంలో నేడు ఆదిశక్తి ప్రతిరూపమైన శ్రీ కన్యకా పరమేశ్వరి, సుబ్రహ్మణ్యం దేవాలయం కుందుర్పి గ్రామ నడి బొడ్డును వెలిసింది. ఈ దేవాలయానికి రూ. లక్షల కోట్లు వితరణ దాతలు సౌజన్యంతో మండలానికి తలమానికంగా ఈ క్షేత్రంనిర్మించడం విశేషం. కరణం వంశీయులు ఎవరు పేరు విన్నా నాగేంద్ర, నాగరాజు నరసింహ మూర్తి, ఫణింద్ర, నాగరత్న, నాగమణి, అని నామాలను పెట్టుకోవడం చూస్తే భక్తి భావానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ చిత్రం భవిష్యత్తులో ఆధ్యాత్మిక పర్యటక క్షేత్రంగా ప్రాధాన్యత సంతరించుకొనేలా అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలు ఆకాంక్షి స్తున్నారు. ఇక్కడ కొలువుదీరిన స్వామిని భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో కొలిస్తే కుజ దోషము, కాలసర్ప దోషం, చర్మ వ్యాధులు, వివాహం కాని వారికి వివాహం అయ్యేలా, దోషాల సమస్యలను నెరవేరతాయని ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో ఉంది. ఆ వంశస్తులు కర్ణాటకలో తుంకూరు, నంద్యాల బెంగుళూరు తదితర ప్రాంతాలలోఉన్నట్టు తెలుస్తోంది. నాడు శిథిల వ్యవస్థ చేరిన దేవాలయంను జీర్ణోద్ధారణ చేసిన ఆర్థిక వితరణ దాత అమరాపురం మండలం, విరుసముద్రం, ఆర్యవైశ్య గ్రామవాసి, దయానంద గుప్త శిథిలవస్తుకు చేరిన దేవాలయాన్ని రూ.3 లక్షలు సొంత నిధులు వెచ్చించి పునరుద్దరించి అభివృద్ధి దిశగా పయనించేలా చేశారు. ఇక్కడ శాంతి వెలుగులతో నిత్యం విరాజిల్లెలా స్వామి వారిని తీర్చి దిద్దారు. 2018 జనవరి 13న ఈ క్షేత్రంలో ఏడు సిరిసిల ఆదిశేషుడు, సర్పరూప సుబ్రహ్మణ్యం, జోడు సర్పాల నాగులను ప్రతిష్టలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నూతన విగ్రహాలను అత్యంత ఘనంగా ప్రతిష్ఠించారు. తమ ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి తనకు కలలో సర్ప రూపంలో కనిపించి తన క్షేత్రం శిథిలవస్థితికి చేరిందని, ఓ చెట్టు కింద ఉందని ఆ క్షేత్రాన్ని నీవు జీర్ణోద్ధరణ చేయాలని స్వామి ప్రేరణతోనే నాకు పలు వ్యాధులు దూరమై ఐశ్వర్యం తన కుటుంబం దినదిన అభివృద్ధి చెందేలా స్వామి అనుగ్రహి స్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ దేవాలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

**కరణం జయమ్మ :** చవితి రోజున తాము ఎక్కడ ఉన్నా ఆ కరణం వంశస్తులు పుట్టలోకి పాలు పోయకపోతే, తమ శరీరంలో విషయం ఎక్కినట్లు, సర్పాలు, తేలు, విషపురుగులు ప్రత్యక్షమై తమను తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యేలా తప్పదని తెలిపారు. నాగప్ప చాలా పెద్ద స్వామి శరణు శరణు అంటూ వేడుకంటూ నిత్యకృత్యంగా స్వామిని కొలుస్తాము. ఒక రజు పొలంలో కొర్ర పంటను పొరపాటున నేను కాలితో తొక్కగా సర్పం ప్రత్యేక్షమై పడగ విప్పి నిలిచింది. నేను వెంటనే నాగప్ప తప్పు అయినది క్షమించు అని శరణు కోరగా ఆ సర్పం మాటు మాయమైంది. ఇది నిజ స్వరూపానికి ప్రతిరూపంగా నిదర్శనంగా నిలిచాడు సుబ్రహ్మణ్యేశ్వరుడు.

# 10వ తరగతిపరీక్షల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం



బుక్కపట్నం డైట్ కళాశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



హాజరైన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు

కొత్తచెరువు,మార్చి 15, ప్రభాతవార్త

ఏప్రిల్ నెలలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలపై డిఇఓ మీనాక్షి ఆధ్వర్యంలో బుక్కపట్నం డైట్ కళాశాల నందు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండి డివైఇఓ రంగస్వామి, శ్రీసత్య సాయి జిల్లా పరీక్షా సహాయ సంచాలకులు నాగరాజు, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణలు హాజరై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లాలోని 125 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిం టెండె ంట్‌లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, హాజరయ్యారు. వీరిని ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ, గత పబ్లిక్ పరీక్షలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించడం జరిగిఒది. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం ప్రప్రథ మంగా 10వ తరగతి పరీక్షలను జిల్లాలో నిర్వహిస్తు న్నామన్నారు. కావున ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షా కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఎటువంటి మాస్‌కాపియింగ్‌కు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే శ్రీ సత్యసాయి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను 6 పేపర్లతో నిర్వహిస్తున్నామని, పరీక్షా పత్రాలపై సీరియల్ నెంబర్ కూడా ముందునుండే పడుతుందని, 24 పేజీలు మరియు 12 పేజీల బుక్‌లెట్‌లు వాడాల్సి ఉంటుంది కావున అన్ని కోణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఇఓ సూచించారు.

## వాల్మీకీ సాధికార ఫెడరేషన్ కమిటీ నియోజవర్గ అధ్యక్షులుగా గుజ్జల ఓబుళపతి



గుజ్జల ఓబుళపతి

ఆత్మకూరు మార్చి 15 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షులుగా ఆత్మకూరుకు చెందిన కందుల ఓబుళపతిను తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఎంపిక చేయడం జరిగింది. నూతనంగా వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైనా ఓబుళపతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన మాజీమంత్రి పరి టాల సునీత, పరిటాల శ్రీరాములకు టిడిపి మండల ఇన్‌చార్జ్ ధర్మవరం బాలాజీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.నా వ ంతుగా వాల్మీకి బోయ సంఘం తరుపున నిరంతం కృషితో నియమనిబద్ధతో పోరాడుతానని,వాల్మీకి బోయ సహోద రందరికి కృతజ్ఞ తతో తెలియజేస్తూ,నా ఏకైక లక్ష్యం తెలుగుదేశం పార్టీ మండలంలో బలోపేతం చేయడం,పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ వాల్మీకుల సమస్యలపై పోరాటం సాగిస్తానని గుజ్జల ఓబుళపతి తెలి యజేశారు.వాల్మీకి బోయ సాధికార ఫెడరేషన్ కమిటీ నియోజకవర్గ అధ్య క్షులుగా ఎన్నికైనా ఓబుళపతిని మండలంలోని వాల్మీకి సోదరులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియపరిచారు.

## పెద్దపప్పూరు పోలీసుపై పెద్దమనసు..!



ఆర్థిక సాయమందిస్తున్న సహోద్యోగులు

తాడిపత్రి, మార్చి15, ప్రభాతవార్త: కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ పోలీసు కానిస్టేబుల్ కుటుంబంపై ఆయన సహోద్యోగులు బుధవారం పెద్దమనసును చాటారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రానికి చెందిన నాగరాజు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన సహోద్యోగులు రూ. 1,61,000లు జమచేసి పెద్దపప్పూరులోని ఆయన కుటుంబానికి అందజే శారు. కానిస్టేబుల్ నాగరాజు భార్య లలితకు రూ. 80,000 లు, ఆయన తల్లి లక్ష్మినారాయణమ్మకు రూ. 81,000లు చొప్పున వారు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కానిస్టేబుళ్ల ఔన్నత్యాన్ని స్థానికులు ప్రశంసించారు.

## యువగళం విజయవంతం చేయాలి

**- మాజీ మంత్రి పల్లె**



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి

నల్లమాడ, మార్చి 15 ప్రభాతవార్త,

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర విజవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి పిలుపుని చ్చారు. బుధవారం మండల కన్వీనర్ మైలేశంకర నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యకర్త సమావేశానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడ మండలం పులగంపల్లి, ఓడీసీ మండలం మీదుగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర జరుగు తున్నందున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయ కులకు దిశా నిర్ధేశం చేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని నల్లమాడ ప్రత్యేకతను చాటా లని కోరాడు. అధికార పార్టీ వారు అడ్డంకులు సృష్టించినా వాటిని అధికమించి యువగళం విజయవంతం చేయాలని, మీకందరికి అండగా ఉంటానని పల్లెరఘునాథరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటిఆదినారాయణ,మాజీ కన్వీనర్ కేవవరెడ్డి, సలాంఖాన్,పులగంపల్లి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, అబ్బాస్‌ఖాన్, బుట్టినాగభూషణంనాయుడు, నాయుడు, ప్రసాద్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, అశ్వక్‌ఖాన్, వేణుగోపాల్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి రథోత్సవం

**- గోవిందనామస్మరణతో మారుమ్రోగిన వీధులు**



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్, ఎస్ఐ, జెడ్‌పిటిసి



రథాన్ని లాగుతున్న దృశ్యం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, మార్చి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహోత్స వాల్లో భాగంగా బుధవారం స్వామివారి రథోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. మొదట ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు హో మం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్స వ వేడుకలకు తహశీల్దార్ రమాదేవి, ఎస్ఐ రామకృష్ణ, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅ తిథులుగా హాజరయ్యారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు, పెద్దలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేం బకటంమణస్వామి ఉత్స వ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి రథంపై వుంచి రథోత్స వాన్ని నిర్వహించారు. ముందుగా రథోత్స వాన్ని తహశీల్దార్ రమాదేవి, ఎస్ఐ రామకృష్ణ, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రథోత్స వం కోటవీధిలోని ఆలయం వద్ద నుండి ప్రారంభమైంది. వేలాది మంది భక్తుల నడుమ గోవిందనామ స్మరణతో మెయిన్‌బజారు మీదుగా పాతపేట వరకు రథోత్స వం సాగింది. అధిక సంఖ్య లో భక్తులు టెంకాయలు కొడుతూ పూజలు చేస్తూ స్వామివారిని దర్శిం చుకున్నారు. భాజాబజంత్రీలు, మేళతాళాల మధ్య రథోత్స వం తిరిగి కోట వీధిలోని ఆలయం వద్దకు చేరుకు ంది. మహిళలు, పిల్లలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. గోవిందనామస్మరణతో పురవీధులు మారుమ్రోగాయి. రథోత్స వం సందర్భ ంగా పాతపేటలో పానకం పంపిణీ చేశారు. ఈ రథోత్స వంలో సర్పంచు పెద్ద ఓబుళమ్మ, ఆలయ కమిటీ మెంబర్లు నాగేంద్ర, మూర్తి, కిట్టా, రమణ, యువకులు, పెద్దఎత్తున భక్తులు, పాల్గొన్నారు. రథోత్స వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐలు రామకృష్ణ, వెంకటప్రసాద్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# లోకేష్ పాదయాత్ర టిడిపికి కొత్త జోష్ నింపుతుంది

**- యువగళం పాదయాత్ర సరికొత్త ఒరవడితో చరిత్రపుటల్లో నిలిచిపోవాలి - పుట్టపర్తి నియోజకవర్గంలో లోకేష్ అడుగు టిడిపి విజయబావుటాకు నాంది - టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చన పల్లె**



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 15, ప్రభాతవార్త : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర టిడిపిలో కొత్త జోష్ నింపుతుందని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పల్లె కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21న లోకేష్ యువగళం పాదయాత్ర పుట్టపర్తి నియోజవకర్గ పరిధిలోని పులగంపల్లి గ్రామంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు లోకేష్‌కు పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అడుగడుగునా ఆయనకు నీరాజనాలు పడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపికి ఎంతటి శక్తి ఉందో తెలియచేశేలా ప్రతి కార్యకర్త జనసమీకరణ చేయాలన్నారు. ఈ పాదయాత్ర ఆసాంతం టిడిపి శ్రేణులు లోకేష్‌తో పాటు పాలుపంచుకుని సరికొత్త ఒరవడితో చరిత్ర పుటల్లో నిలిచిపోయేలా సహకారం అందిచాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. పులగంపల్లిలో లోకేష్ ప్రవేశంతో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయబావుటాకు నాంది పలికేలా ప్రతి టిడిపి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పల్లె పిలుపునిచ్చారు. పులగంపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభమై ఓడీచెరువు మండలంలోని మిట్టపల్లి మీదుగా కొత్తరోడ్డుకు చేరుకుంటుందన్నారు. అక్కడే పాదయాత్ర సభ్యులు 21వ తేదీ రాత్రి బసచేస్తారన్నారు. జగన్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా, రైతు సమస్యలు, ముఖ్యంగా మహిళల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ఆయన దృష్టికి తీసుకురావాలని పల్లె పిలుపునిచ్చారు. 21వ తేదీ పాదయాత్ర అనంతరం 22, 23వ తేదీల్లో ఉగాది పండుగ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో పండుగ వేడుకలను నిర్వహిఒచుకునేందుకు హైదరాబాద్‌కు వెళతారన్నారు. తిరిగి 25వ తేదీ నుంచి కొత్త రోడ్డు నుండి యదా విధంగా గాజుకుంటపల్లి మీదు గా ఓడీచెరువుకు చేరుకుని అక్కడ భారీ బహిరంగ సభలో లోకేష్ మాట్లాడతా రన్నారు. అనంతరం సున్నంపల్లి వద్ద బస తదనంతరం పగడాలవారి పలి ్లలో యువత, మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. కావున యువగళం పాదయాత్రను నభూతో నభవిష్యత్ అన ్న చందాన ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేసేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్లె పేరుపే రునా కొరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కనీ ్వనర్ జయ చంద్ర, నాయకులు జాకీర్, బడిశం రామాంజి నేయులు, జెరిపిటి అంజినప్ప, అంజి న్‌రెడ్డి, చంద్రశేఖ ర్‌రెడ్డి, టిఎన్‌టియుసి నిజాం, కంచి సురేష్, కొత్త సుధాకర్‌రెడ్డి, షాను, మండోజి ఆరిఫ్‌ఖాన్, మస్తానమ్మ, అఖిలా, అంజినప్ప, సునీల్, గంగాద్రి, శంకరయ్య, శ్రీనివాసులు, నాగరాజు, పందిపోటు శంకర తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

**- పార్టీ బలోపేతంలో అనుబంధ సంఘాల పాత్ర ఎంతో కీలకం - వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య**



రీజనల్ కోఆర్డినేటర్లను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు

అనంతపురం సిటీ, మార్చి 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లను జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహులు సూచించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో అనుబంధ సంఘాల రీజనల్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులుతో జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతూన్నయన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాలు, మైనా ర్టీలకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అత్యధిక మేలు చేకూరుతోంద న్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి వివరించి 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల విజయంలో జిల్లాలోని అన్ని స్థానాలు గెలిచేలా కలిసి పని చేద్దా మని అనుబంధ అధ్యక్ష లుకు సూచించారు. ప్రధానంగా ఎన్నికల విజయం లో అనుబంధ సంఘాల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినే టర్లుగా నియమితులైన బిసి రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరా జులను ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య శాలువాతో సత్కరించి మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు, ఉరవకొండ వీర, కొర్రపాడు హుస్సేన్‌పీరా తోపాటు పలువురు అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే యువగళం పాదయాత్ర

**- నారా లోకేష్ పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలుకుదాం - మాజీ మంత్రి పల్లె**



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె



వృద్ధులకు డబ్బులు ఇస్తున్న పల్లె

అమడగూరు, మార్చి 15 ప్రభాతవార్త

పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపడుతున్నారని ఈ పాదయాత్రకు పుట్టపర్తి నియోజకవర ్గంలోని అన్ని వర్గాల ప్రజలు అపూర ్వ స్వాగతం పలకాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం లోని శ్రీచౌడేశ ్వరి కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ దేశంలో అతి చిన్న వయసులోనే ఏ నాయకుడు చేయని పాదయాత్ర నారా లోకేష్ దాదాపు 400రోజుల పాటు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారని ఇప్పటికే 500 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేశారన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల నారా లోకేష్‌కు బ్రహ్మ రథం పడుతున్నా రని ఇది చూసి అధికారపార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతు న్నాయన్నారు. ఈ నెల 21న నారా లోకేష్ పాదయాత్ర పుట్టపర్తి నియోజక వర్గంలోకి అడుగుపెడుతుందని పాదయాత్రకు మండలం నుండి ప్రతి కార్యకర్త ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున పాల్గొని పాదయాత్రను విజయ వంతం చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఎవరైతే చురుగ్గా పాల్గొంటారో అలాంటి నాయకులు, కార్యకర్తలను పార్టీ అధిష్టానం దృష్టిలో పెట్టుకుని వారికి అన్ని విధాల పార్టీ నుండి సహాయ సహకారాలు వుంటాయ న్నారు. అలాగే పార్టీకి ఎవరైనా నష్టం కలిగించే విధంగా పనిచేస్తే అలాంటి వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని కార్యకర్తలను ఉద్దేశించి పల్లె పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసి 2024 ఎన్నికల్లో చంద్రబా బునా యుడును ముఖ్యమంత్రిగా, పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె రఘునాథరెడ్డిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించి తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పాదయాత్రలో భాగంగా ఈ నెల 21న పుట్టపర్తి నియో జకవర్గంలోని పులగం పల్లికి చేరుకోనున్న నారా లోకేష్ పాదయాత్రకు టిడిపి శ్రేణులు భారీ స్వాగతం పలకాలన్నారు. అక ్కడి నుండి ఒడిచెరువు మండలం వణుకు వారిపల్లి వరకు నారా లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 25న ఒడిచెరువులో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే నారా లోకేష్ బహిరంగసభలో ఇతర పార్టీల నుండి టిడిపిలో చేరే వారిని గుర్తించి వారు నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరేలా నాయకులు కృషి చేయాలని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర ఎస్‌టిసెల్ అధికా రప్రతినిధి కాలేనా యక్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాం జులనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, బిసి సెల్ ఉపాధ్య క్షులు వెంకటేష్, వడ్డెర సంఘం అధ్యక్షులు కృష్ణప్ప, టిఎన్‌టియుసి మండల కార్యదర్శి మూర్తి, ఎస్‌సి ఎల్ అధ్యక్షులు చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, కిష్టప్ప, డాక్టర్ రవి, నంజప్ప, సీనియర్ నాయకులు మాజీ సర్పంచు కెవి రమణ, రాజా రెడ్డి, రమణారెడ్డి, కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్దక శివారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త చిన్నప్పయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- మాజీ మంత్రి పల్లె, మాజీ ఎంపి నిమ్మల**



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపి

ఓబుళదేవరచెరువు, మార్చి 15, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిన ్నప్పయ్య(65) మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పలు తెలిపారు. మండలంలోని వేమా రెడ్డిపల్లికి చెందిన సీనియర్ కార్యకర్త చిన్నప్పయ్య బుధవారం గుండెనొప్పితో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి, మాజీ ఎంపిలు హుటాహుటిన ఆయన స్వగ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్నప్పయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వీరితో పాటు టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరక్టర్ ఆరిఫ్‌ఖాన్, నాయకులు సాదీ నాగరాజు, మస్తానమ్మ, జెరిపిటి అంజినప్ప, కొలిమిరాల్ల పల్లి సుధాకర్‌లు ఆయనకు నివాళులు అర్పించారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ

పుట్లూరు, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని అర్కటివేముల, కడవకల్లు, సూరేపల్లి గ్రామ సచివాల యాలను ఎంపిడిఒ యోగానందరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భ ంగా రికార్డులు, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఆయా పంచాయతీల్లో ఫీవర్ సర్వేపై ఆరా తీశారు. ఫీవర్ సర్వే ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆయన వాలంటీర్లకు సూచించారు.